నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 14, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడా...

# ఇప్పుడు నీళ్లకోసం కొట్లాడుతున్నాం

ఒక పిలుపుకే కార్య కర్తలు పులుల్లా వచ్చారు

ఛలో నల్లగొండ... రాజకీయ సభ కాదు... ఉద్యమ సభ

కృష్ణా నీళ్లు మన హక్కు... నీళ్లు లేకపోతే బతుకులే లేవు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు








**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

నల్లగొండలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో మాజీ సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ కొద్ది మంది సన్నాసులు తెలివి లేక వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాం అనుకుంటున్నారని, ఓట్లప్పుడు మాత్రమే అందరూ వస్తారని, జరుగుతున్న చరిత్ర ఏందో ఆలోచన చేయాలి అన్నారు. కేంద్రానికి, బ్రిజేష్ ట్రిబ్యునల్ కి స్వార్థ శక్తులకు, మన నీళ్లు దోచుకుని పోదాం అనుకున్న వారికి హెచ్చుకి ఈ సభ అన్నారు.. తెలంగాన ఉద్యమం విజయవంతం చేసిన, స్వరాష్ట్రం లో అద్భుతమైన పాలన చేసిన, ఏది తక్కువ చేయలేదన్నారు. అందరికి అన్ని చేసినానని, నల్లగొండ లో లక్షల టన్నుల పంట లు పండించేలా నీళ్లు అందించానని, దేనికైనా దమ్ము కావాలి, చేయాలి అనే తపన ఉండాలన్నారు. ఆ నాడు తెలంగాణ కోసం కొట్లాడిన, ఆ రోజు నేనే పాట రాసిన పక్కన కృష్ణమ్మ వున్నా ఫలితం లేకపోయాయే అని. కృష్ణా జలాల కోసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించిన, రెడి గా ఉన్నదని, ఇప్పుడు నీళ్లు రావాలి అన్నారు. కెఆర్ఎంబి విషయంలో కేవలం ఒక్క ఏడాది కోసం అడ్జెస్ట్ కాండీ అంటే ఒక్క సంవత్సరం అడ్జెస్ట్ అయ్యాము. ఈ తర్వాత వందల లేఖలు రాసినా స్పందన లేదు. సుప్రీంకి పోయిన అయిన ఇయ్యలే, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయలేదు అన్నారు. కేస్ విత్ డ్రా చేసుకుంటే ట్రిబ్యునల్ వేస్తాం అన్నారు. కానీ వెయ్యలేదు. మా ఒత్తిడి తలొగ్గి మొన్న ట్రిబ్యు నల్ వేసినరు, ట్రిబ్యునల్ ముందుకు పోయి గట్టిగ కొట్లాడాలి, మా వాట ఇంత రావాలి అని కొట్లాడాలి అని అన్నారు. అది మొగోడు చేయాల్సిన పని అని, పాలిచ్చే బర్రెను అమ్మి దున్నపో తును తెచ్చుకుందన్నారు.. అన్ని ప్రాజెక్టులను కలిపి కృషాణ బోర్డు కు కాంగ్రెస్ అప్పజెప్పారన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఉమ్మడి రాష్ట్రము ఉన్నప్పుడే బాగుండే అని ఉత్తమ్ కుమార్ అన్నాడు. మరి శ్రీకాం తాచారి అమరత్వం దేనికి జరిగింది అని అపాక ఇంత అవహేళన మాట లు ఎలా మాట్లాడుతావ్ ఉత్తమ్... జాగ్రత్త.. హరీష్ రావు గర్జించారు. నిలబెట్టి గట్టిగా అడిగార న్నారు.. బడ్జెట్ పక్కకు పెట్టి చరిత్రలోనే మొట్ట మొదటి సారి వేరే ఇష్యూ లేవనెత్తారని, నా కట్టే కాలెంత వరకు పోరాటం చేస్తానని అన్నారు. ఛలో నల్లగొండ సభ పిలుపు నివ్వగానే ఆగం ఆగం అయి అసెంబ్లీ లో తీర్మానం పెట్టారన్నారు. అది కూడా తెలివి తక్కువ తీర్మానం... మిగతా 2లో

# కొండమల్లేపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ నివారణ కరువు


- జాతీయ రహదారి అయిన వాహనం పోరాదు
- పెద్ద భవనాలకు కూడా పార్కింగ్ ఉండదు
- గ్రామపంచాయతీ అడ్డగోలు అనుమతులే కారణం
- పోలీసుల జాడే లేకపోవడం - అడపదడప ఈ ఛాలాన్ ఫైన్ రాయడం
- ట్రాఫిక్ క్లియరెన్స్ పై పోలీసులు నిఘ పెట్టాలి







కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పోలీసుల నిఘా ట్రాఫిక్ క్లియరెన్స్ పై లేకపో వడంతో వాహన దారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చౌరస్తా కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిగా పేరు ఉన్నప్పటికీ ఈ రోడ్డుపైనే ట్రాఫిక్ అంత రాయం ఏర్పడుతుంది. రోడ్లపైనే వాహనాలు మిగతా 2లో



సూర్య



# కొండమల్లేపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ నివారణ కరువు

(మొదటిపేజీ తరువాయి)

పార్కింగ్ చేయడంతో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు, మిర్యాలగూడెం కేళ్లి వచ్చే వాహనాలు దేవరకొండ జడ్చర్ల వైపు వెళ్లేటప్పుడు ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా యూనియన్ బ్యాంకు ముందు ఈ సమస్య జటిలమవుతుంది. దేవరకొండకి వెళ్లే ఆర్టీసీ బస్సులు అక్కడ ఆపడం, ఆ పక్కనే పార్కింగ్ ఉండడం, ఆ పక్కనే కాంప్లెక్స్‌లో పది షాపులకు పైగా వ్యాపారం కొనసాగడం, అక్కడే యూనియన్ బ్యాంక్ వెళ్లే కస్టమర్లు పార్కింగ్ చేయడం, ఇంకా పైగా రోడ్లపై పాన్ డబ్బాలు, చాయ్ కొట్టు, మిర్చి బండి, హోటల్ వాళ్లు కొంత స్థలాన్ని ఆక్రమించుకోవడం, వీటన్నిటికీ గ్రామపంచాయతీ అధికారులు అక్రమ లైసెన్సులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో ఈ సమస్య తీవ్రతా పెరిగింది. గ్రామపంచాయతీ అధికారులు వ్యాపారులకు లైసెన్సులు ఇచ్చే ముందు విచారణ జరపాల్సిన అవసరం లేకపోలేదు. ఒక యూనియన్ బ్యాంకు కు లైసెన్స్ ఇచ్చి, అక్కడికి వచ్చే కస్టమర్లకు పార్కింగ్ స్థలం లేకుండా ఉంటే నివారణ చర్య వ్యాపారులకు లైసెన్సులు నిలుపుదల చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఇదే కాంప్లెక్స్‌లో మీసేవ సెంటర్ కూడా ఉండడంతో వాహనాల రద్దీ పార్కింగ్ తీవ్రత ఉన్నది. ఈ రోడ్డుపైనే ఆర్టిసి బస్సు వాళ్ళు సైతం దేవరకొండకి వెళ్లే ప్యాసింజర్‌లను బస్సులో ఆపి ఎక్కించుకోవడం తో ఏ వెనకాల వచ్చే వాహనాలు ఎక్కడ పోలేక ఏకంగా చౌరస్తానే బ్లాక్ అయి ట్రాఫిక్ ఇబ్బంది పలువురు వాహనదారులు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న కొండమల్లేపల్లి పోలీస్ వారికి పట్టినట్టు ఉండకపోవడం ఆశ్చర్యకరం. అడపదడప బ్యాంకుల ముందు పెట్టిన వాహనదారులకు ఈ చాలన్ కొట్టి చేతులు దులుపుకుంటే అనే తప్ప అక్కడ వాహనాలు పెట్టొద్దని నివారించారు. గ్రామపంచాయతీ వారు కాంప్లెక్స్‌లలో వ్యాపారాలు చేసుకునే వారికి పార్కింగ్ స్థలం ఉంటేనే లైసెన్స్ ఇవ్వాలని ఎలాంటి హెచ్చరికలు లేకపోవడంతో ఇబ్బందులు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ఆ కాంప్లెక్స్‌లో వ్యాపారులకు లైసెన్సులు ఇచ్చే ముందు పార్కింగ్‌ను పరిశీలించాలని పలువురు కోరుచున్నారు. పోలీసులు సైతం కొండమల్లేపల్లిలో షాపుల ముందు వాహనాలను పార్కింగ్ చేయడం పై వ్యాపారస్తులకు హెచ్చరికలు చేయాలని, రోడ్లపై ఉన్న కూరగాయల దుకాణాలు, తోపుడుబండ్ల దుకాణాలు హోటల్ లో ముందు ఉన్న పాన్ డబ్బాలు, టీ కొట్టు వాటి వారికి సైతం నిబంధనలను పాటించని వారికి పోలీసులు నిగ పెంచి చర్యలు తీసుకున్నట్లయితే ట్రాఫిక్ క్లియరెన్స్ పరిష్కారం కావచ్చని ప్రజలు పలువురు కోరుతున్నారు.

# గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడా... ఇప్పుడు నీళ్లకోసం కొట్టాడుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

వాళ్లకు పదవులు కావాలి. పైరవిలు కావాలి. ప్రజల బాగోగుల వారికి పట్టవు అన్నారు. కాంగ్రెస్ అంటేనే పైరవీలు. పిడికిలి బిగించాలి, కేంద్రాన్ని నిలదీయాలి, పులుల్లాగా కొట్లాట చేయాలి, అందరం సిద్ధం కావాలి అన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటన్న మంచి పని చేయడం లేదన్నారు. ప్రజల హక్కుల గాలికి వదిలి దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ హక్కులు శాశ్వతం అని మాట్లాడారు. మన పోరాటం కొనసాగుతుందని, 24 గంటల కరెంట్ ఇచ్చినం, రైతులు బాగు పడ్డారు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోగానే కాటుక్కున కరెంట్ బంద్ అయిందని ఎద్దేవా చేశారు. దద్దమ్మల రాజ్యం ఉంటే అట్లనే ఉంటదని, ఏమైందిరా బిడ్డ అని అందరూ అడగాలన్నారు. దామరచర్లలో యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు 80 శాతం పనులు అయినవి అని తెలిపారు. మిగితా పనులు పూర్తి అయితే 4 వేల మెగావాట్ల కరెంట్ వస్తదని, ప్రజలకు కరెంట్, నీళ్లు ఇవ్వాలి, నిలదీస్తం అని అన్నారు. ప్రజలు మాకు మిమ్ములను నిలదీయండి అని ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. అసెంబ్లీ లో జనరేటర్ పెట్టారు. ఇది వాళ్ళ సక్కదనం అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు నడపరాక చేతకాక, మంది మీద పడుతున్నారు. మాకు చేతనైనంత పని చేసినం, రైతు బంధు ఇవ్వలేక చేతులెత్తేశారు. రైతులను చెప్పుతో కొడతాం అంటారా, ఎన్ని గుండెలురా మీకు, సన్నాసుల్లారా, చెప్పులు అన్నదాతలకు కూడా ఉంటాయ్, వాళ్ళు కొడితే 32 పళ్ళు ఊడిపోతాయ్.. బిడ్డ జాగ్రత్త అని అన్నారు. కేసీఆర్ ను అడ్డుకునే మొగోల్లారా మీరు అని, తెలంగాణ తెచ్చిన కేసీఆర్ నే అడ్డుకుంటావా అన్నారు. పాలమూరు ఎత్తిపోతల మీద వులుకు లేదు, ఇంత లోనే అన్ని మాయం చేశారు అన్నారు. బలాదూర్ గా తిరుగుతారా బిడ్డ ఊరుకోమ్ అని, గోదావరి నీళ్లు పోసి రైతులకు ఇవ్వాలిఅని,కానీ మేడిగడ్డ కు పోతాం, బిడ్డ చరిత్ర అంతా చెబుతా, ఏం పీకుతారు అక్కడ అన్ని అన్నారుర. కేసీఆర్ ను బదనం చేయడానికే కాంగ్రెస్ వాళ్ల పని అని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఆట బొమ్మకాదని, ఓ రెండు పిల్లర్లు కుంగినయ్, ఏదన్నా పోతే సదరాలి, సక్కగా చేసి నీళ్లు ఇవ్వాలి అన్నారు. అధికారం శాశ్వతం కాదని, మల్ల మేము అధికారంలోకి వస్తాం అని, అహంకారం ఎక్కువైంది కాంగ్రెస్ వాళ్లకు అని అన్నారు. నన్ను అడిగితే చెప్పుతా కదా, కృష్ణా బోర్డ్ విషయంలో అన్ని చెపుతాం కదా అన్నారు. అసెంబ్లీ లో తీర్మానం చేస్తే అయిపోదు, న్యాయమైన వాట తేలే వరకు ఎప్పటికప్పుడు పోరాటం చేయాలని చెప్పారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ సభ కాదు ఇది, ఎన్నికలు ఏవీ లేవ ని, నేను వచ్చింది కూడా రాజకీయం కోసం కాదన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన వ్యక్తినని, నేను మీ బిడ్డనని, తెలంగాణకు చిన్న బాధ అయిన ఊరుకోనని మండిపడ్డారు. మోటర్లకు మీటర్లు పెట్టలే అని మోడీ ఒత్తిడి చేస్తే లొంగదేదన్నారు, అది కేసీఆర్ అంటే అని, నేనను వున్నప్పుడు రైతుబంధు ఎట్లా వస్తుండే, గుర్తు తెచ్చుకోరి, మళ్ళీ మనమే వస్తాం అని, భయం వద్దని, మన హక్కుల కోసం కొట్టాడదాం అని అన్నారు. మిమ్ములను మేం నిద్ర పోనియ్యం, బిడ్డ జాగ్రత్తం అని హెచ్చరించారు. సంపూర్ణ వాటా వచ్చేంత వరకు పోపరాటం చేస్తామని, అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకుపోవాలని, 24 ఏండ్లు కొట్టాడానని, కానీ కాంగ్రెస్ వాళ్లు నీళ్లు తీసుకుపోయి కేంద్రానికి అప్పజెప్పారని, రాష్ట్రపతి పాలన పెడతామని అన్నా కూడా తలొగ్గలేదన్నారు. ఇవాళ్ల వీల్లు అప్పజెప్పారన్నారు. కాంగ్రెస్ వాల్లే ఇచ్చారు అని, ఢిల్లీ ప్రభుత్వం కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారని, పిచ్చి ప్రేలాపణలు ఆపాలన్నారు. అఖిలపక్షం తీసుకొని ఢిల్లీకి తీసుకుపోవాలని, 6 నెలలో తేల్చాలని, ట్రిబ్యులన్‌ని ఒత్తిడి చేద్దాం అని, టైగర్ తెలంగాణ ఇది అన్నారు.

# ఈ నెల 15న సేవాలాల్ జయంతి

## గిరిజనులు భాగస్వాములు కావాలి

## ఆర్డీఓ సూర్యనారాయణ





కోదాడ, మేజర్‌న్యూస్ : ఈ నెల 15న సేవాలాల్ జయంతిని ప్రభుత్వం కోదాడ డివిజన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీఓ ఆఫీస్‌లో గిరిజన సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. జయంతి వేడుకల్లో గిరిజనులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘాల నాయకులు సైదా నాయక్, హజీ నాయక్, లచ్చిరాం నాయక్, రాజు నాయక్, నందలాల్, కృష్ణ నాయక్, హనుమాన్ నాయక్, పంతులు నాయక్, రామా నాయక్, బావసింగ్ పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవోకి వినతి పత్రం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ పట్టణ వలిగొండ రోడ్డులోని 113, 114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఎంతో కాలంగా జర్నలిజాన్ని నమ్ముకొని బతుకుతున్నటువంటి చౌటుప్పల్ వ ర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని నూతనంగా విచ్చేసిన చౌటుప్పల్ ఆర్డీవో వి. శేఖర్ రెడ్డికి చౌటుప్పల్ మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గత కొని సంత్సరాలుగా జర్నలిజాన్ని నమ్ముకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నటువంటి నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు సరైన ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



కోదాడ, మేజర్ న్యూస్ : చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ఫౌండేషన్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. పదో తరగతిలో మెరిట్ సాధించిన ఐదుగురికి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పారితోషకాలు అందజేయబడతాయన్నారు. హెచ్‌ఎం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆదినారాయణ, రామిరెడ్డి, రవి కుమార్, రామారావు, పట్టా నాగరాజు, రఫీ, బాబా, వినయ్ పాల్గొన్నారు.

# ముంద్రా ఆదినారాయణ మృతి పట్ల సంతాపం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, జెవివి రాష్ట్ర నాయకులు, నల్లబండ గూడెంకు చెందిన ముంద్రా ఆదినారాయణ హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ ప్రాంత వాసులు హైదరాబాద్‌లో మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో జెవివి రాష్ట్ర నాయకులు అందె సత్యం, ఎస్వీ విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర్ రావు, అడ్వొకేట్ ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, యర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ముంద్రా రంగారావు, ముంద్రా సీతయ్య, బొల్లు రాంబాబు, డీఎన్ స్వామి, బసవయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎం.ఎస్.జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎం ఎస్ జూనియర్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు మమత, సునీత, వీర కుమారి, అరుణలను ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్ఐ అజయ్ కుమార్

నడిగూడెం, మేజర్‌న్యూస్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్‌ను సమాచార హక్కు వికాన సమితి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమాచార హక్కు వికాస సమితి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎస్ఐ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్నాథం , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చల్ల సతీష్, నియెకజవర్గ కార్యదర్శి నోముల బుచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు దారపునేని బశ్వంత్, పాతకోట్ల నాగేశ్వరరావు, దారావతు రమేష్ పాల్గొన్నారు.

# చలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో భారీ ఎత్తున కదలిన పార్టీ శ్రేణులు





సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ :కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగ సభకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే లాస్యనందిత నేతృత్వంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ సాగర్ ఎడమ కాల్వ కింద పంటలను ఎండబెట్టి, కృష్ణా జలాల పంపిణీని కేంద్రానికి అప్పగించిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. తెలంగాణాలో కేసీఆర్ బీడు భూములను సస్యశ్యామలం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంట భూములను బీడుగా మారుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంతో తెలంగాణ రాష్ట్రం కాల్వల నుంచి సాగర్ నీరు విడుదల చేయాలన్నా, నిలిపివేయాలన్నా, విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నా కేంద్రం అనుమతి తీసుకోవాలని, ప్రజలు గెలిపించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఇది అన్నారు. ఆయకట్టు రైతులు కాంగ్రెస్ తీరు పై ఆగ్రహంగా ఉన్నారని, రైతులకు నీరు ఇప్పించేందుకు ఉద్యమ నాయకుడు కేసీఆర్ నడుము బిగించారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నివేదిత, టీఎన్ శ్రీనివాస్, సంతోష్, కుమార్, తేజీవాల్, కేబీ శంకర్రావు, దీననాథ్, మురళీయాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్ రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న షబ్బీర్ అలీ





హైదరాబాద్, మేజర్ న్యూస్: స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి ఏకైక పునరుత్పత్తి ఔషధ సదుపాయంగా సగర్వంగా ప్రకటించింది.మంగళవారం టోలిచౌకిలో ఈ పరిశోధనశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్సీ, ఎస్టీ, ఓబీసి మైనార్టీ సంక్షేమ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సిస్టిక్ ఫైబ్రోసిస్,మస్కులర్ డిస్ట్రోఫీ వంటి జన్యుపరమైన రుగ్మతలకు చికిత్స చేయడానికి మార్గం సుగమం చేస్తుందని షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడం లో రోగి ఫలితాలను మెరుగుపరచడంలో ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను చెబుతూ, ఈ ప్రాంతంలోని ఆరోగ్య సంరక్షణపై స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్, యొక్క పరివర్తన ప్రభావం గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్. ప్రతి రోగి యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తి గతీకరించిన చికిత్సలను అందిస్తూ,పునర్ఉత్పత్తి వైద్యంలో మార్గనిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రత్యేక నిపుణుల బృందం, శ్రేష్ఠతకు నిబద్ధతతో,ల్యాబ్ ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి అవసరమైన వారికి ఆశను కలిగించడానికి కృషి చేస్తుందని తెలిపారు. యుఎస్ కన్సల్టెన్సీ ఆఫ్ అప్లైడ్ రీసెర్చ్,చికాగో, యుఎస్ఏ,స్టెమ్ సెల్స్-రీజెనరేటివ్ ,రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్తో సహకార ప్రయత్నాల కింద అత్యాధునిక సౌకర్యాలు,అత్యాధునిక సాంకేతికత లను కలిగి ఉంది. అసాధారణమైన సంరక్షణను అందించాల నే నిబద్ధతతో,స్టెమ్ సెల్ థెరపీ ద్వారా వైద్య చికిత్సలను విప్లవాత్మకంగా మార్చాలని ల్యాబ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రారంభోత్సవానికి ముందు నగరంలో మొదటి అంతర్జాతీయ స్టెమ్ సెల్ కాన్ఫరెన్స్ జరిగింది. హైదరాబాద్లో జరిగిన ఈ సదస్సులో యుఎస్ఏ, మిడిల్ ఈస్ట్, సౌదీ అరేబియా, వియత్నాం నుండి జాతీయ అంతర్జాతీయ వక్తల బృందం పాల్గొంది. వారిలో సౌదీ అరేబియాకు చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రొఫెసర్. సాదత్ అల్ అలీ, స్టెమ్ సెల్ థెరపీలో తన పనికి ప్రసిద్ధి చెందారు., వివిధ ఆర్థోపెడిక్,న్యూరోలాజికల్ వ్యాధులలో స్టెమ్ సెల్ థెరపీ యొక్క ప్రయోజనాలను తెలిపారు. నయం చేయలేని వ్యాధుల చికిత్సలో స్టెమ్ సెల్ థెరపీ యొక్క అనేక ప్రయోజనాలను డాక్టర్ అలీ వ్యాఖ్యానించారు. హాజరైన ఇతర అధ్యాపకులు ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. డయాబెటిస్ మెల్లిటస్ను తిప్పికొట్టడంలో స్టెమ్ సెల్ థెరపీ పాత్రను వియత్నాం నుండి డాక్టర్ లిపి సింగ్, ప్రొఫెసర్ లీమ్ సమర్పించారు. ఐవిఎఫ్ వినియోగంలో మెసెన్చైమల్ స్ట్రోమల్ సెల్స్ పాత్రను ప్రపంచానికి బాగా తెలిసిన ఐవిఎఫ్ కన్సల్టెంట్లలో ఒకరైన ప్రొఫెసర్ హైఫా అల్టర్కీ హైలైట్ చేశారు. ప్రొఫెసర్ అలీమ్ అహ్మద్ ఖాన్ కాలేయం యొక్క సిర్రోసిస్పై వారి అద్భుతమైన పనిని ప్రదర్శించారు. ఇతర అధ్యాపకులు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రిషికేశ్, కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ, లక్నో జియోస్టార్ ఇంక్,అహ్మదాబాద్ ల నుండి విచ్చేశారు. సదస్సుకు హాజరైన యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఏజాజ్ ఉద్దీన్ స్టెమ్ సెల్ థెరపీ, రీజెనరేటివ్ మెడిసిన్ యొక్క ఆశాజనక సామర్థ్యాన్ని వివరించారు. మెరుగైన రోగి ఫలితాల కోసం ఈ రంగాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సదస్సు హైదరాబాద్లో తొలిసారిగా ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించిందని ఆయన పేర్కొన్నారు.మోకాలి యొక్క ఆస్టియో ఆర్థరైటిస్, అల్జీమర్స్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్, డయాబెటిస్ మెల్లిటస్తో సహా వివిధ బలహీనపరిచే వ్యాధుల చికిత్సలో స్టెమ్ సెల్ థెరపీ అపారమైన వాగ్దానాన్ని కలిగి ఉంది. విశేషమైన పునరుత్పత్తి సామర్థ్యాలను ప్రభావితం చేస్తూ, కణజాల పునరుత్పత్తి, నరాల వ్యాధి చికిత్స, ఔషధ అభివృద్ధిలో ల్యాబ్ మార్గదర్శకు లను వివరించారు. స్టెమ్ సెల్ థెరపీ యొక్క గుర్తించదగిన అనువర్తనాలు వృద్ధాప్య ప్రక్రియను తిప్పికొట్టడానికి, జన్యుపరమైన రుగ్మతలను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. వృద్ధాప్య లేదా దెబ్బతిన్న కణాలను తిరిగి నింపడంలో మూలకణాల యొక్క తీవ్ర ప్రభావాన్ని ప్రాథమిక పరిశోధన సూచిస్తుంది. ఆరోగ్యకరమైన సుదీర్ఘ జీవితాల కోసం ఆశను అందిస్తుంది. అదనంగా,లోపాలను సరి చేయడానికి మూల కణాలను జన్యుపరంగా సవరించవచ్చు అని అన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ నుండి నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహాగారి కలిసి బయలుదేరారు. – ముషీరాబాద్ మేజర్ న్యూస్

# రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ ఓల్డ్ విలేజ్ కటికొని కుంట ఇంటర్నల్ నూతనంగా రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులతో చేపడుతున్న సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో మరియు బస్తి వాసులతో కలిసి పరిశీలించిన బిజెపి కార్పోరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని, నాణ్యతతో కూడిన రోడ్లు, నిరంతర పర్యవేక్షణతో డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృద్ధి చేసుకోగలిగా మని అన్నారు. సీసీ రోడ్ నిర్మాణ పనులు నాణ్యత పరిమాణాలలో రాజీ పడకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు.హరిజన బస్తి లో వాటర్ పొల్యూషన్ ఉండడంతో స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కార్పోరేటర్ సంబంధిత అధికారులు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి సమస్యని పరిష్కరించడం జరిగింది,అలాగే పాడైపోయిన మ్యాన్హోల్స్ వల్ల కలుషిత నీరు వస్తుందని గుర్తించి వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు ఏ.ఈ సురేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి డీ.జీ.ఎం సరిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, జిహెచ్ఎంసి ఎస్.ఎఫ్.ఏ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి,రాంపురం శ్రీనివాస్, పాశం శ్రీశైలం, గాజుల శేఖర్, భాను క రమేష్, రాజేష్, అంజి, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన నీళ్ళు మనకే కావాలి : ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :మన నీళ్లు మన ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. మంగళవారం చలో నల్గొండ సభకు ఆర్కే పురం డివిజన్ నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జల హక్కుల కోసం జంగు సైరన్ నల్గొండలో లేపామని తెలిపారు. నీటి హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం వద్ద మోకరిల్లిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కృష్ణ నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టేందుకు 40 ఏళ్లు పట్టిందని అన్నారు. కే ఆర్ ఎం బి అప్ప చెప్పడం అంటే తెలంగాణ నీటిని కోల్పోవడమేనని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహిద్,మంత్రి రవీందర్రావు, వెంకటేష్ గౌడ్, శ్రీరాములు, పెంబర్తి శ్రీనివాస్, బాలు శ్రీ, అనురాధ, మాధవి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# కొంకణి యూత్ లిటరరీ ఫెస్టివల్‌కు 'మెర్సీ'కి ఆహ్వానం




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్న్యూస్ : ఈనెల 17-18న 23వ కొంకణి యూత్ లిటరరీ ఫెస్టివల్‌కు కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కారగ్రహీత మెర్సీ మార్గరేటను ఫెస్టివల్ నిర్వాహకులు ఆహ్వానించారు.'వీఎంఎస్ కాలేజీ ఆఫ్‌లా' లో ఈ వేడుక ఉంటుంది.కొంకణి సాహిత్యవైభవాన్ని యువ ఔత్సాహిక సాహితీప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈమేరకు కాలేజీ ప్రిన్సిపాల్ డా.జి.షబ్బీర్ అలీ ఓ ఆహ్వాన పత్రికను మెర్సీకి పంపారు.తనకు కొంకణి యూత ఫెస్టివల్‌కు ముఖ్యఅతిథిగా ఆహ్వానం రావడం పట్ల కవయిత్రి మెర్సీమార్గరేట్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# ఫీజులే మాకు ముఖ్యం, పిల్లల ఆరోగ్యం కాదు

## ఎక్కడి చెత్త అక్కడే, పేరుకుపోయిన కుప్పలు ప్రభలుతున్న వ్యాధులు, ఆందోళనలో తల్లిదండ్రులు





చింతలపాలె, మేజర్‌న్యూస్‌: చింతలపాలెం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల సీత మెమోరియల్ స్కూల్ పరిసరాలు చెత్తా చెదారాలతో నింది పోయాయి. ప్రధాన గేటు రోడ్డులో ఎటు చేసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. స్కూల్ ప్రహారీ పక్కన కాలవ లో మొత్తం పిచ్చి చెట్లతో అల్లుకొని రోజుల తర బడి చెత్త తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఆ మార్గంలో ప్రయాణించేవారు స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల వ్యాప్తి పెరిగిపోతోంది. అయినా స్కూల్ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఫీజుల కోసం తల్లిదండ్రులను పీడించే స్కూల్ యాజమాన్యం వారి పిల్లల ఆరోగ్య పరిస్తితిని పట్టించుకునే స్థితిలో లేదు, అసలే సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న ఈ వేళ ఈ చెత్త లో కుక్కలు, పందులు దొర్లడంతో వాటి నుంచి వచ్చే వాసన దోమల వల్ల స్కూల్ పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అనారోగ్యానికిగురైన పిల్లలను హాస్పిటల్ కు తీసుకువెళ్లాలి అన్న దగ్గరలో ఆస్పత్రి లేదని, 30 కిలోమీటర్ దూరంలో కోదాడ తీసుకువెళ్లాల్సి వస్తుం దని, వీళ్ళకి ఫీజులే ముఖ్యమని విద్యార్థుల ఆరోగ్యం మాత్రం కాదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇక నైనా స్కూల్ పరిసరాలు శుభ్రం చేసి పిల్లల ఆరోగ్యాలు కాపాడాలని అధికారులను కోరుతున్నారు. దీనిపై మండల విద్యాధికారి సైదా నాయక్ ని వివరణ అడిగేందుకు చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# విద్యార్థులలో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంపొందించాలి

## ఎం.వి.గోనారెడ్డి

నల్లగొండ, మేజర్‌న్యూస్‌: ఇంగ్లీషు లాంగ్వేజి టీచర్స అసోసియేషన్ నల్లగొండ శాఖ (ఇఎల్‌టిఏ) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించడం గొప్ప విషయము అని ప్రముఖ విద్యావేత్త ఎంవి గోనారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్టాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగియున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయి అని పేర్కొన్నారు. ఆంగ్ల భాష ప్రాముఖ్యత తెలుసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యాక్షులు కె. నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆథోని, ఎల్టా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అబ్బాస్ అలీ, కె. బాలరాజు, నూనె విష్ణు, రాధాకిషన్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఆరెకంటి వెంకటయ్య, వీరవెల్లి శ్రీనివాస్, నక్క వెంకట్, కె.సాగర్ పాల్గొన్నారు.



# ఫీజుల పేరుతో విద్యార్ధులను ఎండలో నిలబెడుతున్నారు !

## – పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



భువనగిరి మేజర్‌న్యూస్‌:ప్రైవేట్ బడులు అంటేనే నేటి కాలంలో తల్లిదండ్రులకు ఒక ఫ్యాషన్ గా మారి,తమ పిల్లలు బాగా చదువుతారని నమ్మి ఎంత ఖర్చు అయిన బరించి వేలకు వేలు ఫీజులు కడుతు ప్రైవేట్ బడులలో చదివించడం జరుగుతుంది. కాని ప్రైవేట్ బడుల యాజమాన్యం ఇదే అదునుగా భావించి అర్హతలేని ఉపాధ్యాయులతో విద్యార్ధులకు చదువులు చెపిస్తున్నారని,విద్యా సంవత్సరం చివరి అంకంలో ఉండడంతో ఫీజుల విషయంలో విద్యార్ధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, విద్యార్ధులను ఎండలో నిలబెడుతున్నారని,స్కూల్ బస్‌లో పోనిఇవ్వడం లేదని,వీరి ఆగడాలను ఆరికట్టాలని కోరుతు బీసీ విద్యార్ది సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ డీఈఓ నారాయణరెడ్డికి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతు వినతి పత్రంను ఇచ్చారు.ఆనంతరం మోదీరాందేవ్ మాటలాడుతు విద్యా సంవత్సరం చివరి దశలో ఉన్నందున్న ఫీజుల విషయంలో విద్యార్ధులను నానా భాదలకు గురిచేస్తున్నారని,సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విద్యను వ్యాపార దృక్పదంతో చూడకుడదని,ప్రైవేట్ యాజమాన్యం నానా రకాల పేర్లతో విద్యర్ధులను మనసిక వేదనకు గురి చేస్తున్నారని తెల్పారు.2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకువస్తే నేటికి ప్రభుత్వాలు అమలు చేయడం లేదని తెల్పారు.అందుకు అన్ని ప్రైవేటు స్కూలపై ఒక నియంత్రణ కమీటిని ఏర్పాటు చేసి అధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని కోరారు.అధిక ఫీజులపై రాష్ట్ర ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ సందర్బంగా డీఈఓ నారాయణరెడ్డి వారం రోజులలో అలాంటి స్కూలపై తగిన చర్యలు తీసుకుంటామని హమీ ఇచ్చారని తెల్పారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



చిలుకూరు, మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ఫౌండేషన్ వారి సహకారంతో మంగళవారం 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ 10 వ తరగతి లో మంచి మెరిట్ సాదించిన ఐదుగురికి ప్రతి సంవత్సరం పారితోషికం ఇచ్చి నట్లుగానే ఈ సంవత్సరం కూడా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ కర్ణాకర్ రెడ్డి, టీచర్స్ ఆదినారాయణ, రామిరెడ్డి, రవికుమారర్, రామారావు పిల్లలకు సామాగ్రి అందించినవారు పట్టా నాగరాజు, షేక్ రఫీ, ఎస్. కె బాబా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 లకు పెంచాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్‌: ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 లకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ నెల 16న నిర్వహించే సమ్మెకు సంబంధించి కర పత్రాలను స్థానిక సుందరయ్య కాలనీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని రోజులను పెంచి, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, మున్సిపాలిటీలలో కేర ళ తరహాలో ఉపాధి హామీ పనులు చేయించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాల వల్ల ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిందని అన్నారు. దేశంలో 80 వేల కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న 2024 పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోడీ ప్రభుత్వం రాయితీలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ధనవంతులపై పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాచకొండ రాములమ్మ, లక్ష్మి, కందుకూరి అండమ్మ, తాటి సావిత్రి, అలివెల, ఎండీ సహారా, బొమ్మగాని సావిత్రి, కల్యాణి, మెతుకు అంజయ్య, కె.ఉమారాణి పాల్గొన్నారు.

# లింక్ వర్కర్స్ సంస్థ ఆధ్వర్యంలో అడ్వకేసి మీటంగ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్‌: గ్రామ పంచాయితీలో మంగళవారం వై.ఆర్.జి.కేర్ సంస్థ డిఆర్పి జూమ్ సూపర్వైజర్‌లు ముఖ్యయ అతిథులుగా పాల్గొని వై ఆర్ జి ముఖ్య ఉద్దేశం ప్రజలలో టీబీ, ఎస్ టి ఐ, హెచ్ ఐ వి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ రెండు వారాలపాటు దగ్గు, తెమడ రాత్రి పూట జ్వరం, బరువు తగ్గుట ఆకలి మందగించుట ఇవి ఉన్నట్లయితే తప్పకుండా టి.బి పరీక్ష చేయించుకోవాలని, హెచ్ఐవి సోకుట ఆ సురక్షత లైంగిక సంబంధాలు, సూదులు, చిరంజీలు, రక్త మార్పిడి, ఒక వ్యక్తి నుండి మరొకరికి లైంగికంగా వ్యాపిస్తుందని, తల్లికి హెచ్ఐవి సోకిన డాక్టర్ల సలహాతో బిడ్డకు రాకుండా చేయవచ్చు అన్నారు. కండోమ్‌ను ఉపయోగించడం వల్ల హెచ్ ఐ వి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, ఎల్డబ్ల్యూజే కల్పన, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 32వ వార్డు కాంగ్రేస్ అధ్యక్షులుగా ఉడుత సిద్దులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని 32వ వార్డు కాంగ్రేస్ అధ్యక్షులుగా ఉడత సిద్దులను ,కార్యదర్శిగా జహంగీర్‌ను భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంటేశ్ నియమించారు.ఈ సందర్బంగా కూర వెంకటేశ్ మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్ధి గెలుపుకు కృషా చేయాలని వారికి తెల్పారు.ఈ కార్యక్రమములో మునీర్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించాలి

## మండల వైద్యాధికారి యాదగిరి



బీబీనగర్,మేజర్,న్యూస్ః విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ ఇంటర్మీడియట్,10వ తరగతి విద్యార్థులు సున్నితమైన మన స్సు కలిగినవారని వారిపై చదువు విషయంలో తల్లిదండ్రులు మరో వైపు కాలేజీ, పాఠశాల యాజమాన్యం వత్తిడి ఎక్కువగా ఉంటుందని అన్నారు.విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించడానికి అదేవిధంగా విద్యకు సంబందించిన అన్ని విషయాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డాక్టర్ శిల్పిని,డీపీహెచ్ఎన్ఓఈశ్వర్,సత్యనారాయణ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాఢీ పిల్లలకు విటమిన్-ఎ మందుల పంపిణీ

## - టీచర్ భాగ్య



భువనగిరిరూరల్, మేజర్న్యూస్ఃమండల పరిదిలోని చందుపట్ల గ్రామములోని అంగన్వాఢీ కేంద్రంలోని చిన్నారులకు మంగళవారం పల్లె డాక్టరు తులసి,ఎఎన్ఎం సునిత మరియు అంగన్వాఢీ టీచర్ భాగ్య ఆద్వర్యంలో విటమిన్-ఎ డ్యాబ్లేట్లను విద్యార్దులకు పంపిణి చేసారు.ఈ సందర్బంగా డాక్టర్ మాటలాడుతు ఈ ట్యాబ్లేట్ వేసుకోవడం వలన కండ్లు,శర్మము మరియు బలవంతమైన పోషక పదార్దాలు ,గుండేకు,ఉపిరితిత్తులు,రేయిచీకటి రాకుండ ఉండడం కోసం ఈ విటమిన్-ఎ ట్యాబ్లేట్ ఉపయోగపడుతుందని తెల్పారు.ఈ కార్యక్రమములో ఆశాలు మంగమ్మ,తల్లులు జ్యోతి,దివ్య పాల్గోన్నారు.

# చింతల యువసేన ఆద్వర్యంలో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

భువనగిరిటౌన్ మేజర్న్యూస్ఃఈనెల 16,17,18 తేదిలలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మాదాబాద్లో జరుగు 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అధ్లేటిక్స్ మీట్లో పాల్గోను క్రీడాకారులకు మంగళవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చింతల యువసేన ఆద్వర్యంలో క్రీడాకారులకు దుస్తులను అందజేసారు.ఈ సందర్బంగా చింతల యువసేన అధ్యక్ష కార్యదర్శులు కుతాడి సురేష్,వల్లపు విజయ్ మాటలాడుతు జాతీయ స్దాయిలో పధకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమములో అద్లెటిక్స్ జిల్లా ప్రదాన కార్యదర్శి కోచ్ కోనేటి గోపాల్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గోన్నారు.



# నేడే బిజెపి భువనగిరి పార్లమెంట్ కార్యాలయం ప్రారంబం

## - పాదరాజు ఉమా శంకర్రావు

భువనగిరి మేజర్న్యూస్ఃఈనెల 14వ తేదిన భువనగిరి పట్టణంలో ఉదయం 9 గంటల 30నిమిషాలకు బిజెపి భువనగిరి పార్లమెంట్ కార్యాలయంను ప్రారంబించడం జరుగుతుందని అందుకు భువనగిరి పట్టణ,రాష్ట్ర,జిల్లా నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధ మోర్చాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గోనాలని భువనగిరి పట్టణ బిజెపి ఆద్యక్షులు పాదరాజు ఉమా శంకర్రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా క్లస్టర్ ఇంచార్జ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ పాపారావు,పార్లమెంట్ ప్రబారి మరియు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,అసెంబ్లీ ప్రబారి సాంబయ్య పాల్గోంటున్నారు.ఈ కార్యక్రమములో ఎంగిలి లక్ష్మణ్,బద్దం బాల్రెడ్డి,ఉడుత భాస్కర్ పాల్గోన్నారు.

# శివాజీ విగ్రహ నిర్మాణంనకు సహకరిస్తాం

## - కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి మేజర్న్యూస్ఃభువనగిరి పట్టణంలోని శివాజీ విగ్రహ నిర్మాణంనకు తమ వంతుగా సహకరిస్తామని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి అన్నారు.ఈ సంద ర్బంగా స్వామి మాటలాడుతు భువనగిరి పట్టణంలోని రామాలయం చౌరస్తా వద్ద అవిస్కృతం కాబోతున్న వీర శివాజీ విగ్రహ నిర్మాణంనకు తమ వంతుగా సహకరిస్తామని, అందుకు ప్రతి రోజు జరుగుతున్న పనులకు నీటా వసతిని కల్పిస్తున్నాని తెల్పారు.

# గురుకుల హాస్టల్లో విద్యార్థుల మరణాల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## తల్లమళ్ళ హసేన్ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు

హాలియా, మేజర్న్యూస్ : ఇటీవల భువనగిరి, సూర్యాపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాలలో వరసగా విద్యార్థినిలు మరణించిన ఘటనల పై రాష్ట్ర ప్రభు త్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోశుల పై కఠిన చర్యలు తీసు కొని న్యాయం చేయాలనీ ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమళ్ళ హసేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ అన్నారు. ఇటీవల సూర్యాపేటలో సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల కళాశాల ఇమామ్ పేటలో మరణించిన దగ్గుపాటి వైష్ణవి తల్లి తండ్రులను కుటుంబ సభ్యులను నిన్న రాత్రి పరమర్శించి న్యాయం జరిగేవరకు మీకు అండగా ఉంటామని చెప్పినారు. మరణిం చిన విద్యార్థిని కుటుంబాలకు ఒక కోటి రూపాయలు ఎక్సగ్రెసియా ఇవ్వాలని, కుటుంబములో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్ల గిరి కాంతయ్య, మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, న్యాయవాదుల సంఘము జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్, జిల్లా ప్రధాన కార్య దర్శి నర్సయ్య, సమతా సైనిక్ దళ్ సూర్యాపేట జిల్లా నాయకులు ఏడ్ల కళ్యాణ్, ఎలిజాల సురేష్, ఏడుకొండలు, వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శించి పాల్గొన్నారు.



# పలివెలలో గావ్ చలో బస్తీ చలో పల్లెకుపోదాం



మునుగోడు, మేజర్న్యూస్ : మండలంలోని పలివెల గ్రామంలో గావ్ చలో బస్తీ చలో పల్లెకుపోదాం అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవాస్ కార్యకర్తగా మునుగోడు నియోజకవర్గం నాయకులు బండారు యాదయ్య బొబ్బిలి ఇంటి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వాటి వలన కలిగిన లాభాలు వివరించినారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పెంబళ్ల జానయ్య కంభంపాటి నర్సింహా, లోడే నర్సింహా, బ్రమాచారి గణేష్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

## బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్

మునుగోడు, మేజర్న్యూస్ : బిసిలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జనాభా లో సగానికి పైగా ఉన్న బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో తీవ్ర నిరాశ పరిచిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2,75,891 లక్షల బడ్జెట్ లో 50 శాతం పైగా ఉన్న బిసిలకు కేవలం 8 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అని విమర్శించారు.సామాజిక న్యాయం మా ఎజెండా అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8 వేల కోట్ల రూపాయల తోటి బిసిలకు ఏవిధంగా న్యాయం చేయగలరో చెప్పాలని డిమాండ్ చేశారు.

# గుట్ట నుండి నల్గొండకు తరలిన గులాబీ శ్రేణులు



యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా గుట్ట నుండి నల్లగొండ కు తరలిన గులాబీ శ్రేణులు కృష్ణానది జలాల పై తెలంగాణ హక్కులను కాపాడు కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో తలపెట్టిన బహిరంగ సభకు యాదగిరిగుట్ట పట్టణ, మండలానికి చెందిన గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే కోరుట్ల విద్యాసాగర్ రావు వాహన శ్రేణికి జెండా ఊపి ప్రారంభించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ విభాగాల బాధ్యులు తరలివెళ్లిన్నారు.

# దేశ సంస్కృతిపై దాడి వాలెంటైన్స్ డే

- స్వదేశీ విలువల పరిరక్షణకు కృషి
- విదేశీ సంస్కృతిని బహిష్కరిద్దాం
- నకిలీ ప్రేమను వ్యతిరేకించి తీరుతాం
- పుల్వామా అమర జవాన్లకు నివాళి అర్పిస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటైన్స్ డే ను అడ్డుకొని తీరుతామని విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ హెచ్చరించింది. విదేశీ విష సంస్కృతిని విడనాడి భారతీయ విలువలు, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షిద్దామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించి, విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని యువతకు సూచించారు. దేశం కోసం.. ధర్మం కోసం పరితపించేలా ప్రతి ఒక్కరూ జాతీయ భావాలు అలవర్చుకోవాలన్నారు. విదేశీ మత్తు వీడి, భారతీయ జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలన్నారు. ప్రపంచం మొత్తం భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తోందని.. కానీ, కార్పొరేట్ దుష్టశక్తులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు ఈ దేశ సంస్కృతిపై దండయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. విదేశీ శక్తులతో కుమ్మక్కైన కార్పొరేట్ వ్యక్తులు వాలంటైన్స్ డే ను ప్రమోట్ చేస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. బజరంగ్ దళ్ ప్రేమకు వ్యతిరేకం కాదని.. ప్రేమ పేరుతో సాగుతున్న విచ్చలవిడితనాన్ని, కల్తీ ప్రేమను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. సీతారాముల ప్రేమను ఆదర్శంగా తీసుకొని యువత ఆదర్శ జీవితం కొనసాగించాలని వారు సూచించారు. ప్రేమికుల రోజును అడ్డుకుంటామని, పార్కులు.. హోటళ్లు.. విహార స్థలాలు.. రకరకాల ప్రదేశాల్లో సంచరించే కల్తీ ప్రేమికులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రేమ ముసుగులో సాగే తంతును అడ్డుకొని తీరుతామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బజరంగ్ దళ్ విజయం సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా 2019, ఫిబ్రవరి 14 న పుల్వామాలో జరిగిన ఘటన ఆధారంగా ఆ రోజు వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలిగేలా ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని.. అమరవీరుల సంస్మరణ దినం అని వారు అభివర్ణించారు.

## వికాస్ ద కాన్సెప్ట్ స్కూల్ విజయకేతనం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : జెఈఈ మెయిన్స్ మొదటి విభాగంలో విడుదలైన ఫలితాల్లో విజయకేతనం ఎగరేసిన వికాస్ ద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు. 2024వ సంవత్సరం జెఈఈ మెయిన్స్ మొదటి విభాగంలో విద్యార్థులు అరుణ్ అయ్యప్పన్ (99.95), కమలేష్ (99.49), ఆదిసత్వ (99.09), ఆదిత్య (98.90), అర్చిసింగ్ (98.79), వంశీకృష్ణ (98.38), అబ్దుల్ ముఖీత్ (98.22), సాయి సాతియన్ (95.27), కర్నిమిశ్రీ (95.27), పవిత్ర జైన్ (93.00) పర్సంటేజ్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు యాజమాన్యం, అధ్యాపక బృందం సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## మల్లారెడ్డి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 32వ డివిజన్ పరిధిలో రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి విగ్రహం వద్ద మల్లారెడ్డి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మెన్ డా.చామకూర భద్రా రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మల్లారెడ్డి సేవా ట్రస్ట్ వారికి హాస్పిటల్ యాజమాన్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఉచిత వైద్య పరీక్షలను, మందులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంఎస్ బిఆర్ఎస్ బీసీ సెల్ జెనరల్ సెక్రెటరీ దశరథ్, స్థానిక రాజీవ్ గృహకల్ప 31,32,33 డివిజన్ల అధ్యక్షులు బిక్షపతి, అశోక్, ముత్యాలు, మహిళా నాయకులు స్వర్ణ కుమారి, నర్మద, సుకన్య, యువ నాయకులు తొంట చందు, నాయక్, ఆర్ జి కే నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఐ రాహుల్ దేవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన తోట జస్వంత్ రెడ్డి



అల్వాల్ మేజర్ న్యూస్: అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ ను మంగళవారం సిండికేట్ రైతుల సహకార సంఘ మాజీ చైర్మన్ తోట జస్వంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐను శాలువతో సన్మానించి స్వాగతించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. అల్వాల్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతి భద్ర తల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు కూడా తమ కాలనీలలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకోని తమకు సహకరించాలని కోరారు.

## జేయన్టీయు హెచ్ యూనివర్సిటీ పరిక్షల విభాగాధిపతి ప్రొఫెసర్ అరుణ కుమారి

### అభినందించిన జేయన్టీయు హెచ్ జేఏసీ నేతలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జేయన్టీయు హెచ్ యూనివర్సిటీ పరిక్షల విభాగాధిపతి ప్రొఫెసర్ అరుణ కుమారి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా జేయన్టీయు హెచ్ జేఏసీ నేతలు, వివిధ సంఘాల నాయకులు మరియు విద్యార్థులు వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి , పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జేయన్టీయు హెచ్ చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన పరీక్షల విభాగాధిపతిగా విద్యార్థులకు సకాలంలో పరిక్షల ఫలితాలు విడుదల చేసి సమాజంలోని అవసరాలకు అనుగుణంగా అధునాతన శాస్త్ర సాంకేతిక విద్య అందించి విద్యారంగంలో గుణాత్మకమైన మార్పుకు కృషి చేయాలి. యూనివర్సిటీలో అనుబంధ కళాశాలల విద్యార్థుల పరీక్షల రెగ్యులేషన్ మరియు క్రెడిట్స్ లాంటి సమస్యలపై సకాలంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలి. మరియు పరిశోధన విద్యార్థులను రిపోర్టులు రావడానికి సంవత్సరం నుండీ మూడు సంవత్సరాల వ్యవధి పడుతుండటంతో అవకాశాలు కోల్పోతున్నారని వివరించారు. కాబట్టి ఈ కార్యక్రమంలో జేయన్టీయు హెచ్ చైర్మన్ బొట్ల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, అంబటి తేజ, దాస్యం విక్రాంత్, బంజారా సంఘం రాష్ట్ర సంఘం అధ్యక్షుడు భాను ప్రకాష్, డి.యస్.ఫ్ సంఘం ఎర్రవల్లి జగన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడులకు



చందానగర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.మంగళవారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు చందానగర్ తపస్వీ ఫౌండేషన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. ఆమె మహాత్మా గాంధీ అనుచరురాలుగా మారింది మరియు తదనంతరం 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. భారతకోకి (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఆమె పుట్టిన రోజును 'జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్, జిల్ మల్లేష్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, చప్పిడి కృష్ణ యాదవ్, ఆశ్రమ నిర్వాహకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు



కాప్రా, మేజర్ న్యూస్, బిఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ఈసీఐ ఎల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కె. సీతారాం రెడ్డి, కొత్త అంజిరెడ్డి, బొజ్జా రాఘవరెడ్డి, పెద్ది శ్రీనివాస్ గుప్తా, గడ్డం యాదగిరి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కాసుల పోశయ్య గౌడ్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ లో అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన ధనపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ లోకి వస్తానంటే చూస్తూ ఎలా ఊరుకుంటామని అన్నారు.. ధనపాల్ రెడ్డిని పార్టీ లోకి తీసుకుంటే పార్టీ కార్యాలయం గాంధీభవన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు..

# మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిపైన చర్యలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారత దేశవు అసలుసిసలైన మార్కెట్ ప్లేస్ మీషో. తమ వినియోగ దారులును మోసగాళ్ళ నుండి కాపాడుటకు కట్టుబడి ఉన్నదనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.. ఇటీవల కాలంలో మీషో బ్రాండు పేరును ఉపయోగి ంచుకును కొందరు తమ వినియోగదారులను మోసగిస్తున్న విషయం మీషో గమనించినది. తమ విశ్వసనీయ వినియోగదారులను మోస పోకుండా కాపాడుటకు, మోసాలకు పాల్పడుతున్న వారి కార్యకలాపములు వెలికితీసినది. కొందరు మీషో బ్రాండు పేరుతొ నకిలీ లాటరీ లెటర్లు సృాఎష్టించి, ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన వాటిని ఆఫర్ చేస్తున్నట్లు, వినియోగదారుల కష్టార్జితం దోచుకుంటున్న సంఘటనలు ఇటీవల చోటుచేసు కోవటం జరిగినది. తమ మోసపూరితమైన కార్యకలాపములు ద్వారా అమాయకులైన మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిని కనుగొనుటకు మీషో సంస్థ పూర్తీ స్థాయిలో విచారణ చేపట్టినది. అలాటి మోసగాళ్ళ పైన మీషో రెండు ప్రాథమిక విచారణ నివేదికలు కోల్ కతా మరియు రాంచీ నగరాలలో దాఖలు చేయటం జరిగినది. ఇతర రాష్ట్రాలలోని ప్రదేశాలలో కూడ మోసగాళ్ళను కనుగొనుటకు సోదాలను నిర్వహిస్తున్నారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో విచారణ అనంతరం ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయటం జరిగినది. వారిలో ఒక బ్యాంకు అధికారి మరియు డెవలపర్ కూడ ఉన్నారు. ఇందుపైన తదుపరి విచారణ నిర్వహిస్తున్నారు. ఇదే విషయం స్థానిక డిజిటల్ వార్తాపత్రిక గణదేశ్ ప్రముఖంగా ప్రస్తావించినది. ఇదే విధంగా కోల్ కతా లోని ఉత్తర 24 పరగణాలు ప్రాంతంలో పోలీసులు దాడులు నిర్వహించి 20 జనవరి 2024 న మరో నలుగురు మోసగాళ్ళను నిర్భందించటం జరిగినది. ఈ మోసగాళ్ళను న్యాయస్థానం సమక్షంలో హాజరు పరచుటకు తగిన దర్యాప్తులు నిర్వహిస్తున్నారు. వినియోగదారుల భద్రతకు నిబద్ధతకు కట్టుబడి , గత సంవత్సరం గౌరవనీయ ఢిల్లీ హైకోర్టు వారిని కూడ మీషో ఆశ్రయించినది. మీషో బ్రాండ్ పేరును వినియోగించి, నకిలీ వెబ్సైట్లను సృాఎష్టించిన మోసగాళ్లపై శాశ్వతమైన నిషేధాన్ని కోరుతూ, అటువంటి నకిలీ వెబ్సైట్లను వెంటనే డీయాక్టివేట్ చేయాలని డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను న్యాయస్థానం ఆదేశించటం జరిగినది. అంతేకాక ఇలాటి మోసగాళ్ళపై తీవ్రమైన దర్యాప్తులను చేపట్టాలని, ఇలాటి వారికి చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని మరియు వారిపై శిక్షార్హమైన తగిన చర్యలను తీసుకోవలసినదిగా న్యాయస్థానం సైబర్ సెల్ వారిని ఆదేశించటం జరిగినది.మీషో తమ వినియోగదారుల విశ్వాసం భద్రతను కాపాడుటలో కట్టుబడి ఉంటుంది. అలాగే తమ వినియోగదారులకు ఆర్థిక నష్టం కలిగించు మోసపూరిత వ్యక్తులను గుర్తించటం మరియు వారిపైన చట్టపరమైన చర్యలు చేపట్టుటకు మీషో నిరంతరం కృాఎషి చేస్తుంది. మీషో వినియోగదారుల భద్రతా మరియు విశ్వాసం మాకు ముఖ్యం. మా వినియోగాదారులను మోసం చేస్తున్న మోసగాల్లా చర్యలకు మేము ఏ మాత్రం భయపడము. అలాటి వ్యక్తులు పైన వేగవంతంగా మరియు చట్టపరమైన చర్యలను మేము చేపడతాము. అందుకు మేము కోల్ కతా మరియు రాంచీ లలో చేపట్టిన చర్యలుప్రబల నిదర్శనం. మా వినియోగదారులను కాపాడుటకు మరియు ఇ-కామర్స్ వేదిక సమగ్రతను పరిరక్షించుటకు అవసరమైన అన్ని చర్యలను మీషో చేపడుతుంది. వినియోగదారు భద్రత పట్ల మా నిబద్ధతకు మీషో మా వినియోగదారులను రక్షించడానికి మరియు మా ప్లాట్ఫారమ్ యొక్క సమగ్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయడం కొనసాగిస్తుంది సంస్థ జనరల్ కౌన్సిల్ - లోపాముద్ర రావు పేర్కొన్నారు.

# సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్. త్రైమాసికం మరియు తొమ్మిది నెలలలో అద్భుత లాభాల ఆర్జన

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంజినీరింగ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్లో సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ వన్ స్టాప్ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ రైల్వే మరియు పవర్ రంగాలకు టర్న్ కీ ఇపిసి సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం టవర్ల రూపకల్పన మరియు తయారీలో కూడా నిమగ్నమై ఉంది. కంపెనీ 31 డిసెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆదాయాలను ప్రకటించింది.కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం రూ. 26.2 శాతం పెరిగింది క్యు3 ఎఫ్ . వై 24 పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, ఎస్టిఇఎల్ నిర్వహణ బృాఎందం ఇలా చెప్పింది,మా వ్యాపార పనితీరును పరిశీలిస్తే, ఈ త్రైమాసికంలో, మౌలిక సదుపాయాల పరిష్కారాలు మరియు ఇంజినీరింగ్ రంగంలో మా పెరుగుతున్న ఉనికిని ప్రతిబింబించేలా మేము మా ఆర్డర్ బుక్లో ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ని జోడించాము. మేము తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టాంగెడ్కో) నుండి ముఖ్యమైన ఇపిసి కాంట్రాక్టును రూ. 3,640 మి. మా సమగ్రమైన పనిలో ఫెడర్ సెగ్రిగేషన్, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, డబుల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను వేరు చేయడం మరియు 33 కే.వి లైన్ల పెంపుదల వంటి సప్లై, ఎరక్షన్ మరియు ఇన్స్టాలేషన్తో సహా ఎండ్-టు-ఎండ్ ఇపిసి సొల్యూషన్ను అందించడం ఉంటుంది. ఈ ఆర్డర్ని భద్రపరచడం అనేది ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టును గెలవడానికి మా అంకితభావాన్ని ప్రతిబింబించడమే కాకుండా సంక్లిష్టమైన ఎలక్ట్రికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందించే మా సామర్థ్యాన్ని కూడా నొక్కి చెబుతుంది. ఫలితంగా, మా ప్రావీణ్యం 31 డిసెంబర్ 2023 నాటికి మా ఆర్డర్ బుక్ని రూ.23,259 మిలియన్లకు బలోపేతం చేసింది.

# నేషనల్ సఫాయి కర్మచారి కమీషన్ చైర్మన్ ఎం.వేంకటేశన్‌ను సత్కరించిన సూపరింటెండెంట్ డా.బి.నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేషనల్ సఫాయి కర్మచారి కమీషన్ గౌరవ చైర్మన్ ఎం. వేంకటేశన్ మంగళవారం ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగేందర్ ప్రత్యేకంగా కమీషన్ చైర్మన్ ఏం. వేంకటేశన్‌కు ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోకల్సి కమీషన్ చైర్మన్ ఆసుపత్రిలో సఫాయి కర్మచారులు ఏదుర్కొంటున్న సమస్యలు అడిగితెలుసుకున్నారు. అంతేగాక వారి సంక్షేమానికి,తగిన వసతుల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించి,వారు ఏదుర్కొంటున్న సమస్యలనుకూడ అడిగినప్పుడు, వారు తాము ఏదుర్కొంటున్న సమస్యలను కమీషన్ చైర్మన్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్,సిఎస్ అడ్మిన్ ఆర్.ఎం.ఓ.డా. బి. శేషాద్రి,ఏడి నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ సోమవారం ఉదయం మఠంలోనే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న పలువురు మఠాధీ శులు,శిష్యులు,భక్తులు, ధార్మిక భక్తులు భారీగా మఠానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మఠ నిర్వాహకులు శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకీ మహరాజ్ అంత్యక్రి యలను మఠం నిర్వాహకులుగా తాత్కలికంగా బాధ్యతలు చేపట్టిన శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్‌గారి ప్రియ శిష్యులు బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు పెద్ద ఏత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజయదేవ్ దాస్‌జీ ఖాకీ మహరాజ్ అంత్యక్రియలను జగన్నాథ్ మఠంనుంచి ప్రారంభంఅయి పురవీధులగుండా పురానాపూల్ సీత్లామాతా దేవాలయం ప్రాంగణంలోగల శ్మశాన వాటికలో అంత్యక్రియలను ఆయన శిష్యులు అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ ప్రత్యేకంగా గురు,శిష్యుల సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంగర్‌హౌజ్‌లోని రామాలయం మఠ్ మహంత్ రాహుల్‌దాస్‌జీ మహరాజ్,చుడిబజార్ గణేష్ టెంపుల్ నిర్వాహకులు విష్ణు మహరాజ్‌తోపాటు ఉత్తరాది రాష్ట్రాలనుంచికూడ పలువురు మఠాలకు చెందిన మహంత్‌లు,స్వామిజీలు,ఆయన శిష్యులు,స్థానిక భక్తులు భారీగా తరలివచ్చారు.

# విధి వంచితురాలైన బాలికకు ఆపన్నహస్తం అందించిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ దినపత్రికలో విధి వంచితులైన ఓ బాలికకు సంబంధించిన వార్తను ప్రచురించిన వార్తకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తక్షణమే స్పందించి, ఆ బాలికకు అండగా నిలిచి,తగిన ఆర్థిక సహాయం అందించేందుకు నడుంబిగించారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్‌ద్వారా అనాథ బాలికలు అయిన కుమారి అక్షర,కుమారి కృషితకు చేరో రూ.10వేల చొప్పున నగదు ఆర్థిక సహాయంను అందజేశారు. ఆ ఇద్దరు బాలికలకు రానున్న రోజుల్లో ఉన్నత చదువులకోసం తాను ఏల్లప్పుడు ముందుంటానని,ఆ ఇద్దరు బాలికలకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.

# హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఏంపిక అయిన వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ వివేకానంద హైస్కూల్‌లో 8వ,9వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్థినులు జట్టు టీమ్‌లో పాల్గొనేందుకు ఏంపిక అయ్యారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినులు శ్రావణి,జి.జాహ్నవి,పద్మప్రియ,దాక్షాయిని,వి. జాహ్నవి,కుసుమ, శ్రావ్య,అక్షిత,డి. అక్షిత్‌లు త్వరలో జరిగే హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనేందుకు ఏంపిక అయినందుకు పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రయీస ఫాతిమా,న్యూ ఏడ్యుకేషనల్ అకాడమి ట్రస్ట్ కోర్‌పోల్ అధ్యక్షులు రెష్మా రెడ్డిలు వారందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు.

# రామానంద్ సాంప్రదాయం గురువు అయిన గురు శ్రీరామ్ నరేష్ ఆచార్యకు ఘన స్వాగతం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రామానంద్ వర్గానికి చెందిన జగత్ గురు శ్రీ రామ్ నరేష్ ఆచార్య నగరానికి మంగళవారం విచ్చేసిన సందర్భంగా ఆయనకు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్,ట్రస్టీ రిథేష్ జాగిర్దార్,స్వామి కమలేష్‌జీ మహరాజ్,హర్షానంద్ స్వర్జి స్వామి ఆత్మారాం స్వామి, సర్వేశ్వరానందజీ స్వామి,అంబికాస్వామిజీ,రాజేష్ భాయ్,సురేష్ హరే కృష్ణ కొండపల్లి శ్రీనివాస్ గుండ్లపల్లిలుకల్సి ప్రత్యేకంగా శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టుకు విచ్చేసిన స్వామిజీని ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నరేష్‌ఆచార్య చిన్నజీయ్యర్ స్వామి అశ్రమాన్ని సందర్శించి, అనంతరం అక్కడినుంచి తిరుమల తిరుపతి దేవస్థానంకు వెళ్ళి, అక్కడ రామానంద్ శాఖలోని అతిపెద్ద మఠమైన హథీరామ్ బాబా మఠంలో ఆగి బాలాజీ భగవాన్ని దర్శించుకుంటారన్నారు. ఈనెల 14వ తేదిన ఆయన విజయవాడకువెళ్ళి చిన్నజీయ్యర్ స్వామినికలుసుకుంటారని, ఆలయాల మహంతును కల్సి గణిత ఆలయాల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తారన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎస్ఐని కలిసిన జర్నలిస్ట్, కాంగ్రెస్ నాయకులు






హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా హాలియా పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దేవి రెడ్డి సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి. శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్ట్ నామ లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు 8వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, ఏడవ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, పిట్టల ఏడుకొండలు, నామ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు

నల్లగొండ జిల్లా బ్యూరో



సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు గా జిల్లా నుండి మహబూబ్‌నగర్‌కు ఎన్నికల బదిలీలలో భాగంగా బదిలీ అయిన పి. శ్రీనివాస్ కు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్(రెవెన్యూ), జిల్లా అధికారులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా 5 సం.ల 9 నెలలు జిల్లాలో సేవలు అందించారని కొనియా డారు. పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు, అందరి సహకారంతో విధులు నిర్వర్తించడం జరిగిందని, సహకరించిన అందరికీ కృతజ్ఞతు తెలిపారు.

# దేశంలో మోదీ పాలను దేశ ప్రజలు కోరుకుంటున్నారు

### భువనగిరి పార్లమెంట్ ప్రబారి పాపారావు

### – ఈ నెల 22న హైదరబాద్ క్లస్టర్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో బస్ యాత్రను విజయవంతం చేయండి

### – గ్రామ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : దేశంలో నరేంద్ర మోదీ పాలను దేశ ప్రజలు కోరుకుంటున్నారు అని భువనగిరి పార్లమెంట్ ప్రబారి పాపారావు,రాష్ట్ర నాయకులు కొడకంచి రమేష్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనీ సత్య ఫంక్షన్ హాల్‌లో మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన భువనగిరి పార్లమెంట్ ప్రబారి పాపారావు, రాష్ట్ర నాయకులు కొడకంచి రమేష్‌లు మాట్లాడుతూ దేశంలో పేదలకు సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారత్‌ను విశ్వ గురువుగా చేయడం నరేంద్ర మోడీ కృషి అద్వితీయం అన్నారు. హైదరాబాద్ క్లస్టర్ పరిధిలోని భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఈనెల 22న మునుగోడు నియోజకవర్గంలో బస్సు యాత్ర కొనసాగుతుందనీ బిజెపి శ్రేణులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.గ్రామ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మునుగోడులో గావ్ చలో



బస్తి చలో పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు జాయింట్ కన్వీనర్ నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి,ఏరెడ్ల శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, జిల్లా కార్యదర్శిలు దర్శనం వేణు కుమార్, వేదాంతం గోపీనాథ్, మునుగోడు మండల కన్వీనర్ బోడిగా అశోక్ గౌడ్, ముంగి ధనంజయ, భవనం మధుసూదన్ రెడ్డి, బొడ్డు నాగరాజు గౌడ్, మండల నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి, సోమ నరసింహ, పెంబల్ల జానయ్య మాధగోని నరేందర్ గౌడ్, బొజ్జ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

### – కార్యదర్శి వీరబాబుకి సమ్మె నోటీస్ అందజేత

### – సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్,మత తత్వ విధానం ప్రతిఘటిస్తూ గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి అని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మంగళవారం గ్రామపంచాయతీ ఈవో వీరబాబుకి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు ఎంఎస్పి మినిమం సపోర్ట్ ధరలు చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ప్లేస్ 60 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పిస్తామని కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగా ప్రైవేటీకరణ విధానాలను నిలుపుదల చేయాలని, రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సుదీర్ఘకాలంలో సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్లను పట్టించుకోవడం లేదని వీటన్నిటికి నిరసనగా జాతీయ స్థాయిలో ఇచ్చిన బందు పిలుపును జయప్రదం చేయడానికి అందరూ సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వసుకుల అలివేలు. కుంభం ముత్యాలు అందుగుల మధు ఓస్కుల. మంగమ్మ అందుగుల పూలమ్మ వాస్కుల రాములమ్మ వాస్కుల. ఊసమ్మ.వస్కుల.భారతమ్మ వాస్కుల భారతమ్మ శీను యనమల్ల లింగమ్మ ఓస్కుల.యాదమ్మ అందు గుల. సువర్ణ సుమలత డి వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయిలో గెలుపొంది, రాష్ట్ర సాయికి ఎంపికైన జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల పోటీలలో కొండమల్లేపల్లి విద్యార్థుల ప్రతిభ

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల పోటీలలో కొండమల్లేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో గెలుపొంది, రాష్ట్ర సాయికి ఎంపికైన సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. జాతీయసైన్స్ దినోత్సవ సంబరాల పోటీలను ఈనెల 12న నల్లగొండలోని డైట్ కాలేజ్ లో నిర్వహించినారాని ఈ పాటల పోటీలో ఆర్.నవ్య విద్యార్థిని మొదటి




స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి సైతం ఎంపిక కావడం, అంతేకాకుండా వక్తృత్వ పోటీలో స్పందన ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర సాయికి ఎంపిక కావడం జరిగినది అని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సి.హెచ్.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నల్లా నర్సింహం, జగదీశ్వర్, కొర్ర లోక్షానాయక్, సమద్రాల శ్రీనయ్య, ఉమము శ్వర, జనార్ధన్ రెడ్డి, దేవకుమార్, చంద్రయ్య, సూరి పాల్గొన్నారు.

# పూర్వగిరిలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం.22,65,293.

# ఆలేరు ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయమైన పాతగుట్టలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా రావాల్సిందిగా కోరారు. స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఆలయ అధికారులు ఏఈఓ గజ్వేల్లి రమేష్ బాబు, సూపరిండెంట్ వాసం వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఆలయ అర్చకులు సురేంద్రాచార్యులు, అరుణ్, వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.